

www.aakshitha.com

People's voice


# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం | 12 | నవంబర్ | 2025 | పేజీలు: 08

## హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో

# బ్రహ్మోత్సవాలు

ఆధ్యాత్మిక సంప్రదాయంగా ఉత్సవాలు

ఈనెల 14 నుంచి 19 వరకు

వైభవంగా జరగనున్న 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్, హైదరాబాద్‌లో ఏడవ వార్షిక శ్రీ బ్రహ్మోత్సవాలు నవంబర్ 14 నుంచి 19 వరకు ఘనంగా జరగనున్నాయి. 2018లో ఆరంభమైన స్వర్ణ దేవాలయంలో స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ శ్రీ రాధాగోవింద ప్రధాన విగ్రహాలుగా వెలసి నిత్యం పూజలు అందుకుంటున్నారు. వీరితో పాటు పాంచజన్యేశ్వర స్వామి, జలగర్భ శాలిగ్రామ శిల, శ్రీ జప ఆంజనేయ స్వామి ఆచార్య పరంపరా ప్రతిష్ఠించబడ్డాయి.బ్రహ్మోత్సవం అనేది ఆలయ ప్రతిష్ఠ మరియు విగ్రహాల మహా సంప్రోక్షణను చేసుకునే వార్షిక వేడుక. స్వయంగా బ్రహ్మదేవుడే శ్రీమన్నారాయణునికి మొదటగా నిర్వహించిన ఈ ఉత్సవం పేరే బ్రహ్మోత్సవం. ఆధ్యాత్మిక సంప్రదాయంగా కొనసాగుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆలయాలన్నింటిలోనూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఆచారంగా జరపబడుతుంది. ఈ పవిత్ర సంప్రదాయాన్ని కొనసాగిస్తూ హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రతి సంవత్సరం ఘనంగా శ్రీ బ్రహ్మోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఉత్సవాలు నవంబర్ 14న శ్రీ లక్ష్మీనరసింహ ..మిగతా 2లో




## చదువుతో పాటు
# క్రీడల్లో రాణించాలి

క్రీడలతో మానసిక ఉల్లాసం

అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడలు

చిట్యాల గురుకులాల్లో జిల్లా స్థాయి క్రీడలు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి 450 మంది

అదనపు కలెక్టర్ యాదయ్య ఆకాంక్ష



వనపర్తి, అక్షిత ప్రతినిధి : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే చదువులో రాణిస్తారని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్ర సమీపంలోని చిట్యాల బీసీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో మూడు రోజుల ..మిగతా 2లో

# విద్యాభివృద్ధికి ఆజాద్ కృషి



అజాద్ స్ఫూర్తి అనుసరణీయం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : భారత స్వాతంత్ర సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు ..మిగతా 2లో

# చదివితేనే భవిష్యత్

విద్యా కుసుమాలు నింపిన అజాద్

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకలు

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట, అక్షిత బ్యూరో : దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా,స్వతంత్ర సమరయోధుడుగా సేవలందించి, ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే ..మిగతా 2లో

## ఎస్ఆర్ఎస్పి కాలువకు
# ఆర్ డిఆర్ పేరు

నాడు శిలాఫలకం వద్ద ఆర్ డిఆర్ రక్త తర్పణం

ఆర్ డిఆర్ పేరు సహేతుకం

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డి



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ (స్టేజ్ -2) కు మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం ఎంతో మంచి నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు జిల్లాలో చాలా ప్రాంతాలు కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, వర్షాలు వస్తేనే త్రాగు నీరు, సాగు నీరు అందేదని రైతులు మొత్తం వర్షాదారం మీదనే ఆధారపడి పంటలు వేసుకునే వారాని తెలిపారు. ఈ ప్రాంతం మొత్తం కరువు కాటకాలతో అల్లాడుతుంటే ఈ ప్రాంత ప్రజల పక్షాన గోదావరి ..మిగతా 2లో

## విద్యాభివృద్ధికి ఆజాద్ కృషి

**మొదటి పేజీ తరువాయి...**

నిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి,మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయంలోనే ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్ ,ఉర్దూ, హిందీ, పర్షియా, బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ మృదుస్వభావిగా పేరుపొందారని, మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జ్ డి ఆర్ ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి,డి ఈ ఓ భిక్షపతి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతీలాల్,మైనారిటీ పెద్దలు డాక్టర్ ఎం ఏ ఖాన్, సయ్యద్ హసన్,ఎం డి సలీం,ఎం ఏ రఫీ, ఉమర్ షరీఫ్,సయ్యద్ జాఫర్, బాబాజియఉద్దీన్, మసిఉద్దీన్,అహ్మద్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**మొదటి పేజీ తరువాయి...**


రెసిడెన్షియల్ పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని చిత్తశుద్ధిని ప్రదర్శించినట్లయితే చదువులో కూడా చిత్తశుద్ధిని ప్రదర్శించాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక వ్యాయామంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉత్తేజంగా ఉండవచ్చని క్రీడల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందడంతో పాటు అన్ని రంగాలలో రాణించేందుకు ఆస్కారం ఉందని అన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలలో విద్యార్థులంతా ఉత్సాయంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలని రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా నుంచి ఎక్కువ మంది ఎంపిక కావాలని అన్నారు. ఈ పోటీలను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పాఠశాల నుండి సుమారు 14 పాఠశాలలు, 4 కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సిఓ శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ కృష్ణవేణి శ్రీ జిల్లా కన్వీనర్ శ్రీవేణి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్యాల కాలేజీ ప్రిన్సిపాల్ బి.గురువయ్య గౌడ్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, అన్ని పాఠశాలల పీఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి కాలువకు ఆర్ డిఆర్ పేరు

**మొదటి పేజీ తరువాయి...**

జలాల కోసం అప్పటి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చాడన్నారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో శిలాఫలకం వేసి నిధులు మంజూరు చేయకుంటే శిలాఫలకం వద్ద రక్త తర్పణం చేయడంతో పాటు, శిలాఫలకం వద్ద మొక్కలు నాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఘనత దామోదర్ రెడ్డిదే అన్నారు. 2004 కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన జలయజ్ఞంలో భాగంగా నిధులు కేటాయింపజేసి ఎస్సారెస్పీ కాలవలను తవ్వించిన ఘనత దామన్నదే అని కొనియాడారు.కాలువలు తవ్వించడమే కాక కాలువల ద్వారా గోదావరికాలువల ద్వారా గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత దామోదర్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు.

# హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో బ్రహ్మోత్సవాలు




**మొదటి పేజీ తరువాయి...**

స్వామి మూలవరు, ఉత్సవమూర్తుల అభిషేకంతో ప్రారంభమవుతాయి. నవంబర్ 17, 19 తేదీల్లో శ్రీ భూసమేత నరసింహ స్వామి కళ్యాణోత్సవం, శ్రీ శ్రీ రాధాగోవింద దేవుల 108 కలశ మహాచూర్ణాభిషేకం, మహాసంప్రోక్షణ వంటి ప్రధాన కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రతిరోజూ దేవతామూర్తులకు విశేషాలంకారాలు, పుష్పాలంకరణలు, నూతన వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి, హరినామ సంకీర్తనాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో మార్మోగనుంది.

ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, బ్రహ్మోత్సవ ఆహ్వాన పోస్టర్ కార్యక్రమ వివరాలను హరేకృష్ణ మూవ్ మెంట్ , హైదరాబాద్ అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎంటెక్, ఐఐటీ మద్రాస్) విడుదల చేశారు.

### ఉత్సవాలు, వైభవమైన కార్యక్రమాలు

నవంబర్ 14, శుక్రవారం

ఉదయం 5:15-శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలవర మరియు ఉత్సవర అభిషేకం

సాయంత్రం 6:30- భూ వరాహ పూజ, వైనతేయ ప్రతిష్ఠ, అంకురార్పణ

నవంబర్ 15, శనివారం

ఉదయం 8:30-ధ్వజారోహణం

ఉదయం 10:00-ఉత్సవ హోమం

సాయంత్రం 5:00- దేవత ఆవాహన

సాయంత్రం 6:00- శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఊంజల సేవ

నవంబర్ 16, ఆదివారం




ఉదయం 9:30 - మహా సుదర్శన హోమం

సాయంత్రం 6:00-ఉత్సవ హోమం, హనుమద్ వాహన సేవ, శ్రీ రాధా గోవింద ఝూలన్ ఉత్సవం

నవంబర్ 17, సోమవారం

ఉదయం 9:30-శ్రీ రాధా గోవింద మూలవర ప్రతిష్ఠ , ఉత్సవ హోమం

ఉదయం 11:30-చప్పన్ భోగ్ సేవా

సాయంత్రం 6:00-ఉత్సవ హోమం

సాయంత్రం 6:45-కార్తీక సోమవారం, శ్రీ భూ సమేత నరసింహ స్వామి కల్యాణోత్సవం

నవంబర్ 18, మంగళవారం

ఉదయం 9:30-ఉత్సవ హోమం

సాయంత్రం 6:00-ఉత్సవ హోమం, గరుడ వాహన సేవ, శ్రీ రాధా గోవింద ఝూలన్ ఉత్సవం

నవంబర్ 19, బుధవారం

ఉదయం 8:30-ఉత్సవ హోమం

ఉదయం 9:30-మహా పూర్ణాహుతి

ఉదయం 10:30-ఉత్సవార అభిషేకం, చక్ర స్నానం

సాయంత్రం 6:00-దేవత ఉద్వాసనం, శ్రీ పుష్ప యాగం

సాయంత్రం 6:45-శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ రాధా గోవింద, శ్రీ నితాయి గౌరాంగ, శ్రీల ప్రభుపాదుల వారికి మహా చూర్ణాభిషేకం

రాత్రి 9:00-మహా సంప్రోక్షణం

ఈ సందర్భంగా ప్రభూజీ మాట్లాడుతూ, "తెలంగాణ తొలి గోల్డెన్ టెంపుల్‌లో 7వ శ్రీ బ్రహ్మోత్సవాన్ని ఆరు రోజులపాటు భక్తి భావంతో జరుపుకుంటున్నాము. ఈ ఉత్సవాలు మన సంప్రదాయాన్ని, దైవారాధనను, కీర్తనలతో, సేవలతో, అర్చనలతో స్మరింపజేస్తాయి. అందరూ ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొని పరమాత్ముని దివ్య కృపను పొందాలని కోరుతున్నాము" అని అన్నారు. అన్ని కార్యక్రమాలు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ ఆధ్వర్యంలో జరుగుతాయి.లి ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా భక్తులు, యువకులు, సంఘ సభ్యులు పాల్గొననున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రసాద పంపిణీ, వసతి, రవాణా వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయి.

# చదివితేనే భవిష్యత్

**మొదటి పేజీ తరువాయి...**

కాకుండా,బెంగాల్ కరువును దృష్టిలో ఉంచుకొని దేశానికి స్వాతంత్రం వస్తే తప్ప దేశ ప్రజలకు స్వేచ్ఛ దక్కదని స్వతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ,జయంతి సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బెంగాలీ, అరబ్బీ,పర్షియా,ఉర్దూ,ఇంగ్లీష్ వంటి ఎన్నో భాషలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రావీణ్యత కలిగి ఉన్నారని,మైనార్టీ వర్గాల వారి సంక్షేమం కోసం ప్రత్యేకించి ఉర్దూ వార్తాపత్రికలను సైతం తెప్పించారని,ముస్లిం కమ్యూనిటీలో సాంఘిక సంస్కరణల కోసం కృషి చేశారని, అన్ని రంగాలలో ముస్లింలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుకున్నారని, ఐఐటీలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్,జామియా ఇస్లామీయ యూనివర్సిటీతో పాటు, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. ప్రజల్లో విద్య ద్వారా చైతన్యం తీసుకువచ్చేందుకు

తపించేవారని, అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సూర్యాపేట జిల్లాలో విద్యలో నాణ్యతతో పాటు,అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు అన్ని స్థాయిలలో జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదని, కేజీబీవీలు,మోడల్ పాఠశాలలు అన్ని విద్యాసంస్థల్లో మార్పుల కోసం కృషి చేస్తున్నామన్నారు. అయితే పాఠశాల విద్య తర్వాత మధ్యలో బడిమాని వేసేవారి సంఖ్య పెరిగిపోతున్నదని, అందులో ప్రత్యేకించి ముస్లిం మైనార్టీల సంఖ్య ఎక్కువగా ఉందని,ఉన్నత విద్యలో మైనార్టీ విద్యార్థుల శాతం తక్కువగా ఉందని,దీనిని పెంచాల్సిన అవసరం ఉందని, చదివితేనే భవిష్యత్తు బాగుంటుందన్న విషయాన్ని అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో ఎంతో మంది ఇంకా ఉన్నత స్థాయి చదువులకు వెళ్లాల్సిన అవసరం ఉందని,ఇందుకు మైనార్టీసంస్థలు సైతం విద్యాపరంగా అధునాతన సౌకర్యాలు, అలాగే అందరిని చదివించేందుకు కృషి చేయాలన్నారు.విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్ళడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయన

ఆశయాలకనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసించే వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సూర్యాపేట జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, పలువురు మైనార్టీ పెద్దలు కలీం అహ్మద్, అబూబాకర్ సిద్ధికి,అంజద్ అలీ, టిఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్ తదితరులు





మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మత పెద్ద అక్తర్ మౌలానా, ముస్లిం మైనారిటీ లీడర్ ఎండి.అంజద్ అలీ, తెలంగాణ మైనారిటీస్ ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ షేక్ బడే సాబ్, స్కూల్ అసిస్టెంట్ జాఫర్ షేక్,అడ్వకేట్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్,వక్ఫ్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ అబూబాకర్ సిద్ధఖీ, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్ అఫీజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహరావు, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఏడిఎస్ఎల్ ఆర్.శ్రీనివాసరెడ్డి, డివైఎస్ఓ వెంకటరెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు.హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు.పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు.

మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్ కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె బాటలో 1962 పశు ఆరోగ్యసేవ అంబులెన్స్ సిబ్బంది



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణా ప్రభుత్వం మరియు ఈఎంఆర్ఐ సమన్వయముతో మూగ జీవాలకు ఉచిత వైద్య సేవల కోసం రాష్ట వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒక 1962 అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అంబులెన్సు ప్రతి రోజు 1962 కు ఫోన్ చేసిన రైతుల పశువుల వద్దకు వెళ్లి చికిత్స చేసి వస్తుంటారు. ఇట్టి అంబులెన్సులో వెటర్నరీ డాక్టర్, ప్యారవేట్, డ్రైవర్, అటెండర్ విధులు నిర్వహిస్తుంటారు. వీరు చాలి చాలని జీతాలతో జీవనం సాగిస్తున్నరూ. ఆ వచ్చే జీతాలైన 4 నెలల నుండి నిధులులేక జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబపోషన, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు చెల్లించలేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఎన్నిసార్లు కంపెనీకి గాని మరియు ప్రభుతనికి గాని మా బదులు విన్నవించుకున్నా ఫలితం లేకపోయింది. కావున తప్పనిసరి పరిస్థితిలో సమ్మె బాట పట్టవలసి వస్తుంది అని గాజ్వేల్ నియోజకవర్గ 1962 అంబులెన్సు సిబ్బంది డాక్టర్ శ్రీలత, ప్యారావేట్ మానస, డ్రైవర్ కన్నారెడ్డి, అటెండర్ మహేందర్ మోరపెట్టుకోవడం జరిగింది.

# ప్రముఖ కవి గేయ రచయిత అందే శ్రీ కి ఘనంగా నివాళి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత,మట్టి మనుషుల యెతలను పాటలుగా మలచి జనాన్ని జాగృతం చేసిన మహాకవి అందే శ్రీ చిత్రపటానికి పుష్పగుచ్చాలుంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందెశ్రీ మట్టి పొరల్లోంచి పుట్టుకొచ్చిన సహజ కవి అని, ఆయన తెలంగాణ ఉద్యమానికి కాకుండా మానవ సమాజంలో చైతన్యాన్ని రగిలించే కవిత్వాన్ని సాహిత్యాన్ని పాటల పద్యాల కతాంశల రూపంలో అందించి న మహాకవి అని కొనియాడారు. తెలంగాణ సాహిత్య రంగంలో తరగని గని అందెశ్రీ. నేటి సమాజంలో అందెశ్రీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు , జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం, సిపిఎం నాయకులు కడెం లింగయ్య ప్రజా కళాకారుడూ బూర్గుల ప్రభాకర్ , తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న,బిక్షం,రమేష్ బీసీ నాయకులు,చేను శ్రీను, బిజెపి జిల్లా నాయకులు ధీనదయాల్, జంబు రాజ్య జన సమితి నాయకులు పత్తెపురం యాదగిరి , పద్మశాలి మండల అధ్యక్షుడు చింతకింది సోమనారాయణ, యాదగిరి,సోమయ్య,ననుబాల మల్లయ్య,జేరిపోతుల యాదగిరి,రూపని వెంకన్న దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థకు పునాది వేసిన దేశ నాయకుడు అబుల్ కలామ్

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల



**కోదాడ అక్షిత ప్రతినిధి** కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్. విభాగం జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, జర్నలిస్ట్, ప్రముఖ కవి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా... జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని మౌలానా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్తగా, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా, రాజనీతిజ్ఞుడిగా సేవలందించి, భారతదేశంలో సముచిత విద్యకు పునాది వేశారని కొనియాడారు.

వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కవిగా అనేక రచనలు చేసి సమాజాన్ని చైతన్య పరుస్తూ, జర్నలిస్టుగా నిక్కచ్చిత వార్తలు రాస్తూ, లౌకిక వాదిగా అందరివాడు అయ్యారని అన్నారు. ఆనాడు చేసిన సత్యాగ్రహ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, హిందూ ముస్లిం ఐక్యత కోసం పరితపించి అందరినీ ఏకత్రాటిపై నడిపించారని, అతి చిన్న వయసులో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేసి, దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు. వీరు దేశానికి, సమాజానికి సేవలందించి భారతరత్న అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వి.బల భీమరావు, ఆర్. రమేష్, పి.రాజేష్ ,యం. రత్నకుమారి, బి.రమేష్ బాబు , జి.వెంకన్న, కె. రామరాజు,జి.రవి కిరణ్, కె.సతీష్, జి.నాగరాజు, పి.తిరుమల, ఈ.నరసింహారెడ్డి, ఎస్.కె.ముస్తఫా, ఎస్. కే ఆరీఫ్ , కె. శాంతయ్య, ఎన్.జ్యోతిలక్ష్మి, ఆర్.చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి మమత,డి.ఎస్. రావు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా అబ్దుల్ కలాం జయంతి






**వరంగల్, అక్షిత బ్యూరో:** మైనారిటీ సంక్షేమ దినోత్సవం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా డాక్టర్ సత్య శారద మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జడ్పీ సీఈఓ ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**రైతుల సమస్యలు నేరుగా తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**ధాన్యం తూకం చెల్లింపుల్లో పారదర్శకత అవసరమని స్పష్టం చేసిన కలెక్టర్**

**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నడపాలని ఆదేశం**

**వడ్ల కొనుగోలు కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు**

**తహశీల్దార్ ఎంపీడీవో ఏవో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచన**



**నాగారం అక్షిత న్యూస్:** సూర్యాపేట జిల్లా కలెక్టర్ మంగళవారం నాగారం మండలం పరిధిలోని పస్తాల గ్రామ ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో కలెక్టర్ రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలపై సమగ్రంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యం తీసుకురావడంలో ఎదుర్కొంటున్న సమస్యలు, తూకం సమయంలో ఆలస్యం, బస్తాల కొరత, చెల్లింపుల్లో జాప్యం వంటి అంశాలను కలెక్టర్ జాగ్రత్తగా అడిగి తెలుసుకున్నారు. రైతుల అభిప్రాయాలు విన్న అనంతరం, కొనుగోలు కేంద్రం సజావుగా నడవాలంటే ప్రతి రైతుకి సమయానికి తూకం చేయడం, ధాన్యం నాణ్యతను సమీక్షించి తగిన చెల్లింపులు జరపడం తప్పనిసరి అని సూచించారు. ధాన్యం తడి శాతం అంచనా వేయడంలో నాణ్యమైన విధానం పాటించాలని, ఏ అధికారికి లేదా మధ్యవర్తికి రైతులను ఇబ్బంది పెట్టే అధికారం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాల సరఫరా, నిలువ ప్రదేశం, తూకం యంత్రాల పనితీరు, రవాణా వసతులపై కూడా స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు బారులు తీరకుండా ఉండేలా అవసరమైన సిబ్బందిని నియమించాలని, వర్షాకాలంలో ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం సేకరణ పూర్తయిన వెంటనే చెల్లింపులు జరగాలని, రైతులకు ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవకుండా స్థానిక తహశీల్దార్, ఏవో, ఎంపీడీవోలు లు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు కష్టానికి తగిన న్యాయం జరగాలని, ప్రభుత్వం రైతులకు పక్షాన నిలుస్తుందని, ఎవరికి అన్యాయం జరగనీయమని తెలిపారు. వడ్ల కొనుగోలు కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో ఎ. భీమ్ సింగ్, ఏవో కృష్ణ కాంత్, ఏపీఎం శోభారాణి, సిసి సత్యం, ఏఈఓ సాయిరాజ్, ఆర్ఐ మక్తూర్ బాబా, ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకురాలు షర్మిల, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ, సిబ్బంది బుక్క అంజయ్య, బండగొర్ల దుర్గయ్య, బొంగు రమేష్, మల్యాల చిన్న నాగయ్య, వల్లపు నరసయ్య, బండగొర్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి: మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్



**గుండాల, అక్షిత ప్రతినిధి:** మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు,గుండాల మండలంలో వెల్మజాల గ్రామాల్లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 159 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ ఎనగందుల యాదయ్య వి ఏ రాజు గోపాలమిత్రలు కిష్టయ్య , శ్రీను చంద్రశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత ...పరిపూర్ణ జీవితానికి నాంది

**విశ్వశాంతి విద్యార్థులకు బహుమతులు**



**సత్తుపల్లి,అక్షిత న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. "కృతజ్ఞత అనేది పరిపూర్ణ జీవితానికి మార్గము" అనే అంశంపై 8,9 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విశ్వశాంతి విద్యాలయంలో విజేతలైన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. సత్యసాయి విద్యా విభాగం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ తనూజ విజేతలైన విశ్వశాంతి విద్యార్థులకు షీల్డ్, ప్రశంస పత్రాలు అందజేశారు. 9వ తరగతిలో కౌశర్, జాస్మిన్, చాంద్ బాషా ప్రధమ, ద్వితీయ, ద్వితీయ స్థానాలు సాధించారు. 8వ తరగతిలో వైష్ణవి, అ ప్రియ, లోహిత మొదటి మూడు స్థానాలలో నిలిచారు. ఈ సందర్భంగా తనూజ మాట్లాడుతూ... జీవించినంత కాలం సంతృప్తికరంగా ఉండటమే పరిపూర్ణ జీవనం అన్నారు. ధర్మబద్ధంగా ,సంతృప్తిగా, నిజాయితీగా జీవించడం, సత్సంబంధాలు కలిగి ఉండడం, నిరంతరం నేర్చుకోవడం, నిజాయితీ, సేవ, ప్రేమ ద్వారా పరిపూర్ణ జీవితం లభిస్తుందన్నారు.

## ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక టీజీవో భవన్ నందు అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షత నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలోవారు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని బకాయి పడ్డ డిఎ లను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి నీ వెంటనే అమలు చేసి మెరుగైన పిఆర్సి ని ఇవ్వాలని ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ టి ఎస్ జిఎల్ఐ సరెండర్ లీవ్ బకాయిలను రిటైర్మెంట్ బెనిఫిట్స్ లను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగుల హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని సెప్టెంబర్ నెలలో జరగవలసిన డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీని ఏర్పాటు చేసి వివిధ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రమోషన్ల ఇవ్వాలని కోరడమైనది. ఈ మధ్యన విడుదల చేసిన కొన్ని బకాయిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని తీర్మానించడం అయినది 2026 సంవత్సరపు నూతన డైరీ గురించి కూడా కార్యవర్గంలో చర్చించడమైనది.ప్రభుత్వ పథకాలను కార్యక్రమాలను టీజీవో డైరీ ద్వారా యాడ్ రూపంలో ఇవ్వడానికి కలెక్టర్ జిల్లా అధికారులు సహకరించాలని కోరడమైనది. 2026 టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని తీర్మానించడం అయినది. నూతనముగా రాష్ట్ర కార్యవర్గంలో ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన కొండపల్లి శేషు ప్రసాద్ ని జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానించి అభినందించడమైనది, జిల్లా కార్యవర్గంలో ఖాళీ అయిన స్థానాలకు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ 2 గా గంగవరపు నరేందర్ సబ్ రిజిస్టర్ ను ఉపాధ్యక్షులుగా జి రమేష్ బాబు హెడ్మాస్టర్ ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కార్యవర్గం తీర్మానించడమైనది. ప్రజాకవి అందెశ్రీ అకాల మరణానికి జిల్లా కార్యవర్గం ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు సతీష్ హరీష్, పుష్పరాజ్ సింహాచలం డాక్టర్ బి బాబు రత్నాకర్ భాస్కర్ రావు తమ్మిశెట్టి శ్రీనివాస్ బానోతు నాగేశ్వరరావు మోదుగు వెంకటేశ్వర్లు మల్లయ్య తాజుద్దీన్ గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## నట్టల మందులు ఉచితంగా ఇవ్వాలి

**డాక్టర్ వల్లాల సంతోష్**



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్ :** గొర్రె, మేకలకు ఉచితంగా నట్టల మందులను ఉచితంగా ఇవ్వాలని డాక్టర్ వల్లాల సంతోష్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు కోరారు. ఆత్మకూరు(యం) పశు వైద్య కేంద్రం ముందు జిఎంపిఎస్ ఆధ్వర్యంలో గొర్రెల కాపరులు ధర్నా నిర్వహించి వెటర్నరీ డాక్టర్ వల్లాల సంతోష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు అందివ్వడం లేదని విమర్శించారు,జీవాలకు మందల వద్ద ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.గొర్రెల పెంపకందారులు వేలాది రూపాయలు సొంత డబ్బులు వెచ్చించి, ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు.నేటికీ నిరక్షరాస్యులైన వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని మెడికల్ షాపుల యజమానులు నాసిరకం మందులు కట్టపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫలితంగా నట్టల నివారణ జరగక జీవాల్లో ఉత్పత్తి సామర్థ్యం తగ్గి గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు.మందుల కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పటికీ వాటిలో నట్టల మందులు లేకపోవటం ప్రభుత్వ చిత్తశు ద్ధికి నిదర్శనం అన్నారు. ఇటీవల కేవలం 30శాతం గొర్రెలకు బ్లూటంగ్ వాక్సిన్ చేశారు.నట్టల నివారణ మందులు ఇవ్వకుండా వ్యాక్సినేషన్ చేయటం వల్ల మందులు సరిగ్గా పని చేయక జీవాలు బలహీనపడి చనిపోతున్నాయని అన్నారు, నట్టల నివారణ మందులు త్రాగించిన వారం రోజుల తర్వాత వ్యాక్సినేషన్ చేస్తే ఉపయోగముంటుందని పశువైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వారి సూచనలు పెడచెవిన పెడుతుంది. నాణ్యమైన మందులను కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు మేకలకు ఉచితంగా ఏడాదికి 4 సార్లు డ్రగ్స్ మార్చి నట్టల మందులను ఇవ్వాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు నరాముల గణేష్,నాయకులు దుర్గం యాదమల్లుఅధ్యక్షులు కోరె లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ అశోక్,మాజీ అధ్యక్షులు మజ్జిగ రాంబాబు,మజ్జిగ,మల్లయ్య,మరాఠి నర్సయ్య,యాకుబ్ రాజు,లోడె శ్రీనివాస్,కోరె శ్రీశైలం పాల్గొన్నారు,

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# లైసెన్స్ పొందకుండా వాహనాలు నడపొద్దు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** 18 సంవత్సరాల వయస్సు నిండకుండా, లైసెన్స్ పొందకుండానే వాహనాలు నడపవద్దని, సరైన శిక్షణ పొందకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవతో ఐడిఓసి సమావేశ మందిరములో వందపర్తి పట్టణంలోని కళాశాల విద్యార్థులకు ట్రాఫిఫ్ మరియు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు ఎట్టిపరిస్థితిలో నడపవద్దని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయడం, వాహనాన్ని వేగంగా నడిపి అకస్మాత్తుగా బ్రేకులు వేయడం, యువత స్టంట్ లు చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల భారత దేశంలో ప్రతి నాలుగు నిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, యూటర్న్ ఎక్కడ తీసుకోవాలి, జీబ్రా క్రాసింగ్, డివైడర్ టర్న్ తదితర రోడ్డు నిబంధనల పై యువత అవగాహన కలిగి వుండాలని సూచించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు తెలియకపోవడం, తెలిసిన వాటిని పాటించకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. మన దేశంలో సంవత్సరానికి 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు, భాగస్వామి మన రాకకోసం ఎదురు చూస్తుంటారని, ఎదురుచూపు విశాదకరంగా మారిపోవద్దని యువతను హెచ్చరించారు. ప్రమాదాలు జరుగకుండా నివారించేందుకు యువత ముందుకు రావాలని, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలుసుకొని వాటిని పాటించాలన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనల పై శిక్షణ పొందటమే కాకుండా తమ జూనియర్లకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సిఐ, స్టేషన్ హౌజ్ అధికారులు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు అవగాహన సదస్సులో హాజరయ్యారు.




## నూతన సింగరేణి జి.ఎం కు సింగరేణి బాధితుల సన్మానం..



**సత్తుపల్లి,అక్షిత న్యూస్:** సత్తుపల్లి ఏరియాకి నూతనంగా నియమించిన జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నందు నాయక్ ఆధ్వర్యంలో బాధిత గ్రామాల సభ్యులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నందు నాయక్ మాట్లాడుతూ సింగరేణి గనుల పరిసర ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి అనేక సమస్యలతో పోరాడుతున్నారని, తమ బాధలు విన్నవించుకోవడానికి సత్తుపల్లి ప్రాంతంలో సంబంధిత అధికారుల లోపం ఉండేదని, సత్తుపల్లిని సింగరేణి ఏరియాగా ఏర్పాటు చేసి జనరల్ మేనేజర్ నియామకం చేయడం ఆనందంగా ఉందన్నారు. జి.ఎం ఆధ్వర్యంలో ఇబ్బందులకు గురవుతున్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ గనులు తవ్వకాల సమయంలో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురి కావడం సహజమని, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎం.డి ఇస్రార్ అహ్మద్ (సత్తుపల్లి),విప్పువ్వు ప్పారావు(రేజర్ల),లకావత్.ప్రసాద్ (ఆర్.టి.ఐ స్టేట్ అడ్వకేట్), హలవత్.అర్జున (రుద్రాక్ష పల్లి), మారోజు.అశోక్(అంబేద్కర్ నగర్), ఎస్.కె నజీమ్ ప్రభావిత ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్‌లో తెరచిన మ్యాన్ హెూల్స్ పొంగి పొర్లుతున్న మురుగు నీరు...




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బి బ్లాక్. రైల్వే బ్రిడ్జి పక్కన ఏసుప్రభు మందిరం, మసీదుగల్లి, నల్ల పోచమ్మ గుడి రోడ్డు లో నిత్యం పొంగుతున్న డ్రైనేజీ వాటర్ ప్రతిరోజు వర్షం వచ్చినా రాకున్నా ఇదే తంతు

తెరిచి ఉన్న డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ మూతలు, వీధిలైట్లు కూడా వెలగని దుస్థితిలో సమస్యలు తాండవిస్తున్నాయి. సంబంధిత అధికారుల దృష్టి సారించి దోమల బెడద, ఉదయం పిల్లలు స్కూలు పోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు అని. డ్రైనేజీల కంపులో రోడ్ల పైకి రావాలంటే కాళ్ళ కవర్లు కట్టుకొని వెళుతున్నారు. వృద్ధులు, షుగర్ పేసెంట్లు కాళ్లు తీవ్రంగా దెబ్బతిని ఆసుపత్రుల పాలవుతున్నారు అని, స్థానిక కార్పొరేటర్ కూడా కాలనికి వచ్చి చూసారూ , ఎమ్మెల్యే గాంధీ కి కూడా విషయం వివరించిన. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కీ కూడా వినతులు అందించిన పట్టింపు లేకుండా పోయిందని సత్వరమే ఈ సమస్యలు పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే ,జి హెచ్ ఎం సి అధికారులకీ పత్రికా ముఖంగా బస్తీ వాసులు విజ్ఞప్తి చేశారు.

## నేటి నుండి 14 వరకు లోటస్ టెంపుల్‌లో

# పుష్కర వార్షికోత్సవాలు




**ఆలేరు, అక్షిత ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీ మణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లోటస్ టెంపుల్ లో రేపటి నుండి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు పుష్కర వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు లోటస్ టెంపుల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య,కార్యవర్గ సభ్యులు తెలిపారు...మూడు రోజుల పాటు ఉదయం ఉదయం,సాయంత్రం ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు...12 వ తేదీన ఉదయం 8 గంటలకు ఋత్విగ్వరణము, అంకురారోపణ,అఖండ దీపస్థాపన, ధ్వజారోహణ, సకల దేవతా ఆవాహన,కలశస్థాపన,నవచండీ పారాయణములు,మూల మంత్ర జపములు,మధ్యాహ్నం 12 గంటలకు యాగశాల ప్రవేశం,కుండ సంస్కారము,అగ్ని ప్రతిష్ఠ,స్థాపిత దేవతాహోవనము,సాయంత్రం 6 గంటలకు ప్రదోషపూజ,అవధారయలు,తీర్థ ప్రసాద వితరణ...13 వ తేదీ ఉదయం ప్రాతఃకాల పూజ,స్థాపితదేవతా పూజ,స్థాపిత దేవతా హెూమములు,మూల మంత్ర హెూమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయణములు,ఉదయం 10 గంటలకు శ్రీ సుదర్శన నారసింహా హెూమము,11 గంటలకు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు ప్రదోష పూజ మంగళ హారతి,అవధారయలు,మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వితరణ...14 వ తేదీన ఉదయం 7 గంటలకు స్థాపిత దేవతా పూజ,ఉదయం 8 గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం,శత ఘటాభిషేకము,ఉదయం 10 గంటలకు రుద్రహెూమము,చండీ సప్త శతీ హోవనము,మహాబలి నివేదన,మహాపూర్ణాహుతి,కుంభాభిషేకం,ధ్వజావరోహణము,ఋత్విక్ సన్మానం,మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్టు వెల్లడించారు..లోటస్ టెంపుల్ లో జరిగే పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కోరారు..పుష్కర వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను ఆహ్వానించారు.పాలకృత్తి సుధాకర గౌతమ శర్మ,గౌరీభట్ల శంకరశర్మ వేదిక నిర్వహణ చేయనట్టు తెలియజేశారు...అమ్మ వారి సేవలో గౌరవాధ్యక్షులు పొద్దుటూరి నరసింహ రావు,అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య,ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఇమ్మిడి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు పాల్గొననుకున్నట్లు తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# గణిత ఉపాధ్యాయుడుగా జిల్లా కలెక్టర్

## పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో కలిసి భోజనం



**పోచంపల్లి /అక్షిత న్యూస్:** బడిబాట కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మధ్యాన్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తానొక జిల్లా కలెక్టర్ అనే భావన లేకుండా విద్యార్థులతో కలిసి తానొక విద్యార్థిగా వారి తో కలిసి క్యూ లైన్ లో నిల్చొని విద్యార్థిలతో కలిసి భోజనం కూడా చేశారు.జిల్లా వ్యాప్తంగా నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనం వంట ని పరిశీలించారు.మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెడుతున్నారు లేదా అని పరిశీలించారు.విద్యార్థులతో కలిసి లైన్ లో భోజనం చేస్తూ విద్యార్థులకి స్కూల్ లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు.విద్యార్థులు కోరిన విధంగా స్కూల్ లో సరిపోను టాయిలెట్ లు లేక నీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపడం తో కొత్త టాయిలెట్ లు నిర్మించడంతో పాటు అన్నింటికి నీటి సరఫరా సౌకర్యం ఏర్పాటు చేస్తా అని తెలిపారు.పదవ తరగతి విద్యార్థులకు గణిత బోధన చేశారు. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో అర్థం అయ్యేలా వివరించారు.ఇప్పటి నుండి టీవీలకు , ఫోన్ లకు దూరంగా ఉంటూ వార్షిక పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. 100 పర్సెంట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 200 మందికి సైకిల్స్ బహుమతి ఇవ్వడంతో పాటు వారీ తల్లిదండ్రులకు సన్మానించడంతో జరుగుతుంది అని చెప్పారు.

స్కూల్ లో వాచ్మెన్ లేక ఇటీవల అపరిచిత వ్యక్తులు పాఠశాలకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు అని ఉపాధ్యాయులు చెప్పండని వెంటనే సంబంధిత చౌటుప్పల్ ఏసిపి కి ఫోన్ చేసి రోజు స్కూల్ కి పెట్రోలింగ్ పోలీసు ని పంపించాలి అని ఆదేశించారు.

# ఆలేరు రైల్వే అండర్ పాస్‌కి సిసి రోడ్ మంజూరు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :** ఆలేరు రైల్వే అండర్పాస్ కు బిటి రోడ్ కు బదులుగా సిసి రోడ్ పనులు ప్రారంభించారు. సీసీ రోడ్ శాశ్వత పరిష్కారంగా ఉంటుందని, ఈ సీసీ రోడ్డుకు అదనంగా 30 లక్షలు నిధులను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మంజూరు చేశారు. సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యంఏ. ఏజాస్ జరుగుతున్న పనుల విషయంలో బిటి రోడ్ కు బదులు సీసీ రోడ్ వేస్తున్నందుకు స్థానికులు తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# మక్కల కొనుగోలును మరింత వేగవంతం చేయాలి

## ఆన్లైన్లో మొక్కజొన్న పంటను నమోదు చేసుకోని రైతుల వివరాలను తక్షణమే నమోదు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన మక్కల మొక్కజొన్నల,కొనుగోళ్ల ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనంలోని ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ పిఎసిఎస్ లో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు



ఎంతమంది రైతులు మక్కలను తీసుకువచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత పంట ఉత్పత్తి రానుందని, అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పరిశీలించి కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రంలోనికి రైతులు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా వరి ధాన్యము కొనుగోలును ప్రారంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రానికి మక్కలను తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంకా మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోనట్లయితే వెంటనే వారి వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎఫ్ ఎస్ సీ ఎస్ మార్ట్ ను సందర్శించిన కలెక్టర్ ఐనవోలులోని నందనం ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ రూరల్ మార్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. మార్ట్ ద్వారా ఏయే వస్తువుల విక్రయాల ను చేపడుతున్నారనే వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్యామ్, మండల వ్యవసాయ అధికారి సునీల్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా అబుల్ కలాం జయంతి వేడుకలు

## సమాజాన్ని ,విద్యను చైతన్య పరిచిన ఏకైక వ్యక్తి అబుల్ కలాం

## టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి




**కోదాడ అక్షిత ప్రతినిధి:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోదాడ డివిజన్ కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు బాజాన్ ఆధ్వర్యంలో భారత రత్న స్వతంత్ర సమర యోధుడు తొలి విద్య శాఖ మంత్రి.. మోలన అబుల్ కాలం అజాద్ జాతంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మోలన అబుల్ కాలం అజాద్ గాంధి నెహ్రూ లతో అనేక స్వతంత్ర ఉద్యమల్సలో కీలక పాత్ర వహించారని అలాగే 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపారని కేంద్ర విద్య శాఖ లొ ఫ్రీ ఏద్యుకేషన్ యాక్ట్ ప్రాంతీయ విద్య నుండి టెక్నీకల్ విద్య వరకు ఐఐటి నుండి యూనివార్సిటీ విద్య వరకు విద్య రంగంలో అనేక చట్టాలు బోర్డులో కమిషన్లు. ప్రవేశ పెట్టినటువంటి గొప్ప నాయకుడు మన అబుల్ కాలం అజాద్ అన్నారు. అతను దేశానికి చేసినటువంటి సేవను గుర్తించి ఆనాటి కేంద్ర ప్రభుత్వం. భారత రత్న బిరుదు ఇవ్వడం జరిగిందని అలాగే అతని జన్మ దినం రోజున జాతీయ విద్య దినోత్సవం జరుపుకోవాలని ఆనాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈరోజు వరకు.

జరుపుకొంటున్నారన్నారు అలాగే అతని పుట్టినరోజు న ముస్లిం మైనార్టీ వెలఫర్ డే గా జరుపుకోవాలని



ప్రభు త్వ. ఆదేశాలు ఇవాళఅన్నారు ఇట్టి కార్యక్రమం లొ సాగర్ ఎడమ కాల్వ మాజీ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి జిల్లా గ్రంథలాయా చెర్మన్ వంగవీటి రామారావు . మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ బషీర్ మాజీ జెడ్పిటిసి అల్తాఫ్ హుసేన్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు అశోక్ కోదాడ మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు ఎజాజ్, ముస్లిం మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అలీ భాయ్,, మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాసీం భాయ్ , జిల్లా మైనార్టీ నాయకులు జాహర్, నజీర్, దాదావలి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షమ్మీ షఫీ హమ్మద్ రఫీ మొలాలి బాగ్దాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# జాతీయ విద్యా దినోత్సవము





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మంగళ వారం రోజు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోగల గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యాశాఖామాత్యులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి రిహానాబేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఆజాద్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు అని అన్నారు. ఆయన బహుభాషా కోవిదుడు (అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ). ఆయన స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వములో 11 సంవత్సరముల పాటు విద్యా శాఖామాత్యులుగా కొనసాగి విద్యా సంస్కరణలకు విశేష కృషి చేశారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు అలాగే 1952 వ సంవత్సరములో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారు. విద్యా శాఖమాత్యులుగా పనిచేసిన తొలి అయిదేళ్ళ కాలంలోనే యు జి సి, ఐ సి సి ఆర్, ఎ ఐ సి టి యు, సి ఐ ఎన్ ఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఖరగ్ పూర్ లో తొలి ఐ ఐ టి ఏర్పాటు చేశారు. వీటితో పాటు సంగీత, సాహిత్య, లలితకళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీలను నెలకొల్పారు. స్వయం ప్రతిపత్తి సంస్థలైన భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, ఆరట్స్ అకాడమీలను స్థాపించారు. చిన్నపిల్లలకు 6 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్బంధవిద్య ఉండాలని, అలానే ముఖ్యంగా బాలికలు విధిగా పాఠశాలలకు వెళ్ళాలని ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆయన హిందూ ముస్లింల ఐక్యతకు కూడా కృషి చేశారు. ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మన దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో గౌరవించి ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయడం జరుగుతుంది. విద్య వలన జ్ఞానము, ధైర్యము, సంస్కారముల వంటి సుగుణములు అలవడటంతో పాటు ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక స్థిరత్వం పెరగడం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి కలగటం, పేదరికం నుండి బయటపడటం, సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవడం, మంచి ఆలోచనా విధానాన్ని పెంపొందించుకునేందుకు, మెరుగైన నిర్ణయాలను తీసుకోవడం వంటి అనేక ప్రయోజనాలు విద్య వలన కలుగుతాయి అని అన్నారు. నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకొని ప్రపంచస్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా◦చిరాణించాలంటే కృషి, పట్టుదల, ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి అని సూచించారు. చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. నిత్యము పుస్తక పఠనం చేయాలి. చక్కని చేతి వ్రాత కలిగి ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ ఐ ఆర్ ఎస్, అధ్యాపకులు జి.రాములు, జి.హన్మంతు, కె.మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేఎస్ పీపీలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విద్యా షా'రంగ్ సుఫియానా'

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ప్రఖ్యాత భారతీయ గాయని, స్వరకర్త,రచయిత్రి విద్యా షా సూఫీ సంగీతం'రంగ్ సుఫియానా' మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)లో ప్రేక్షకులను మంత్రుముగ్ధులను చేసింది. 'సంస్కృతి' పేరిట కేఎస్ పీపీ నిర్వహిస్తున్న తొలి సాంస్కృతిక కార్యక్రమం ఇది.దక్షిణ భారత కుటుంబంలో జన్మించి,కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన విద్యా షా విభిన్న సంగీత సంప్రదాయాలను సమాన అభిరుచితో సాధన చేశారు. తుమ్రీ,దాద్రా లేదా సూఫీ అయినా దాని స్ఫూర్తిలో పూర్తిగా మునిగిపోయినప్పుడే నిజమైన సంగీతం ప్రారంభమవుతుందని ఆమె నమ్ముతారు.'సంగీతం హృదయాలను తాకుతుంది.ఆ భావోద్వేగ సంబంధం అన్నిరకాల సంగీతానికి సారాంశం'అని ఆమె తన ప్రదర్శన సమయంలో నిరూపించడమే గాక,తన హృదయపూర్వక ప్రదర్శనలు, సంభాషణల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంటారు.సారంగిపై కమల్ అహ్మద్,తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్,ప్యాడ్ లో మానస్ దాస్ గుప్తా తదితరులు విద్యా షాకు సహకారం అందించారు.

కళాకారిణి గురించి






న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ గాయని,స్వరకర్త విద్యా షా, ఉత్తర భారత శాస్త్రీయ సంప్రదాయాలలో విద్వాంసులు శుభ ముద్గల్,ముజాహిద్ హుస్సేన్ ఖాన్,శాంతి హిరానంద్ ల వద్ద శిక్షణ పొందే ముందు కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకున్నారు.ఆమె తాన్సేన్ సమరోహ్ (గ్వాలియర్),ది కెన్నెడీ సెంటర్ (వాషింగ్టన్ డీసీ),ది ఆసియా సొసైటీ (న్యూయార్క్), ది బోడే మ్యూజియం (బెర్లిన్) వంటి ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చారు.ఆమె చేపట్టిన ప్రాజెక్టు- 'ఉమెన్ ఆన్ రికార్డ్'కు చార్లెస్ వాలెస్ అవార్డుతో పాటు,భారత ప్రభుత్వం నుంచి సీనియర్ ఫెలోషిప్ గ్రహీత అయిన విద్యా షా రచన గ్రామోఫోన్ యుగం నుంచి తొలి మహిళా ప్రదర్శనకారుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంది.భక్తి కవయిత్రులపై ఆమె చేసిన పరిశోధన ఠాగూర్ స్కాలర్ షిప్ (2023)ను కూడా అందుకుంది.

'జల్సా:ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో'(తులిక బుక్స్) రచయిత్రి విద్యా షా.గోవా విశ్వవిద్యాలయంలో (2016-20) భారతీయ సంగీతం కోసం నానా షిర్గావ్కర్ చైర్ ప్రొఫెసర్ గా ఆమె పనిచేశారు.'మాంటో' చిత్రంలో 'బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే' పాటతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు.ప్రస్తుతం,ఆమె భారతదేశ అస్పృశ్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి, ప్రోత్సహించడానికి అంకితమైన భూమా ట్రస్టుకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

## బయటపడ్డ 11వ శతాబ్దం కాకతీయ కాలం నాటి శివ లింగాలు





**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలోని అనంతారం గ్రామంలో 11వ శతాబ్దం కాకతీయ కాలం నాటి జీర్ణమైన సోమ సూత్ర శివలింగం, ఆంజనేయస్వామి విగ్రహాలు బయట పడ్డాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి అనంతారం గ్రామం లో కార్తిక మాసం లో శివలింగం కి మొదటి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించిన గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల నుండి శివ భక్తులు పాల్గొని భక్తితో శివలింగానికి పూజలు నిర్వహించారు. ఇక్కడ శిలా శాసనాలు కూడా ఉన్నాయి. వాటిపైన సోమ సూత్రాలు ఉన్నాయి అని ఇక్కడి ప్రజలు చెప్పుతున్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం ఈ శివాలయం పక్కన అనంతారం గ్రామం ఉండేదని ఇక్కడి ప్రజలు చెప్పుతున్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ శివ లింగం మా గ్రామంలో ఉండడం మా అదృష్టం అని గ్రామస్తులు చెపుతున్నారు.

వీటిని ఎవరూ దొంగిలించకుండ ఈ సంపదను ఎవరూ ఎత్తుకెళ్ళకుండ ప్రభుత్వము తక్షణమే పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని గ్రామస్తులు అంటున్నారు. దేవాదాయ శాఖ మరియు పురావస్తు శాఖ అధికారులు తక్షణమే పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇంకా ఎన్నో విలువైన సంపదలు కూడా వుండవచ్చు అని గ్రామస్తులు అంటున్నారు.

## పంచతంత్ర పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు





**చేర్యాల అక్షిత ప్రతినిధి:** బాలల దినోత్సవం పురస్కరించుకొని చేర్యాల పట్టణ పంచతంత్ర పాఠశాలలో రైతు దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అందర్నీ ఆకట్టుకునే విధంగా, రైతువేషధారణ లో చిన్నారులు హాజరై, రైతు జీవితం ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్టు వారి వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల మాట్లాడుతూ రైతు లేనిది రాజ్యం లేదు కాబట్టి రైతులు యొక్క విశిష్టతను తెలియజేసి ఇలాంటి కార్యక్రమాలు చిన్నారులు చేయడం ఎంతో ఆనందకరం అని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కమర్షియల్ షాపులకు వేలం

## మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వాణిజ్య సముదాయంలోని ఐదు కమర్షియల్ షాపుల వేలంపాట నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎఎంసీ మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య పర్యవేక్షణలో ఐదు షాపులు ప్రాకతీయంగా ఎన్నుకోబడ్డాయి. ఎంపికైన వారు షాప్ నం.1 నరసింహ గౌడ్ ఓసి,షాప్నం.2 లాజర్ ఎస్సీ ,షాప్ నం.3 మల్లేష్ ఓసి,షాప్ నం.4 గోపాల్ నాయక్ ఎస్సీ ,షాప్ నం.5 శ్రీకాంత్ బీసీ.ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ. వేలంపాట ద్వారా నెలవారీగా రూ.53,650 ఆదాయం రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ఆదాయం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.డి.ఎం.ప్రసాద్ రావు హైదరాబాద్ ,ఇబ్రహీంపట్నం సెక్రటరీ సంతోష్ కుమార్, మహేశ్వరం మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## సామాజిక మాధ్యమాల పట్ల జరిగే మోసాలు అఘాయిత్యాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించలి

### కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న




**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తగా వ్యవహరిస్తూ బాలికల పట్ల జరిగే అఘాయిత్యాలు అవమానాలు బాల్యవివాహాలు, అత్యాచారాలు నిర్మూలన చేసి బాలికలు స్వేచ్ఛ స్వాతంత్రాలతో జీవనం సాగించినప్పుడే దేశానికి పూర్తి స్వాతంత్రం వచ్చినట్లని కస్తూర్బా గాంధీ విద్యాలయం జూనియర్ కళాశాల స్పెషల్ ఆఫీసర్ డి. స్వప్న అన్నారు. వంద రోజుల బాల్య వివాహాల నిర్మూలన ప్రోగ్రామ్స్ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయము, జూనియర్ కళాశాలలోస్పెషల్ ప్రోగ్రాం సందర్భంగ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హసన్పర్తి కస్తూర్బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ డి.స్వప్న బాలికలు అఘాయిత్యాలు, అవమానాలు, అసమానతలు తొలగిపోయి స్వేచ్ఛ స్వాతంత్రాలతో బాలులతో సమానంగా రాణించినప్పుడే పూర్తి స్వాతంత్రం లభించినట్లు అని అన్నారు. బాల్యవివాహాలు బాలలపై లైంగిక వేధింపులు మానవ అక్రమ రవాణా అవయవాల దోపిడీ, భ్రూణ హత్యలు వంటివి తొలగి పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు అన్ని వర్గాల వారు కృషి చేయాలని అన్నారు. ఆపదలో ఉన్న బాలలు 1098 హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా న్యాయం పొందవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ జమున, జ్ఞానేశ్వరి భరోసా టీం ,తేజశ్రీ, రజిని టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి అంకితమవ్వాలి

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** భారత స్వాతంత్ర సమరయోధుడు, బహు భాషా కోవిదుడు, దేశ విద్యారంగ అభివృద్ధికి పునాది వేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ, దేశ అభివృద్ధికి అంకిత భావంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్






కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయంలోనే యుజిసి, ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్ ,ఉర్దూ, హిందీ, పర్షియా,బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి, హిందూ, ముస్లింల సమైక్యతకు ఎంతో కృషి చేశారని చెప్పారు. మైనార్టీ నాయకులు సూచనలు మేరకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజున విద్యార్థులకు విద్యా సంస్థల్లో వివిధ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నేడు విద్యార్థులు పాఠ్య పుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవడం తగ్గిందని, మహనీయుల గురించి వారికి తెలియజేయ వలసిన అవసరం ఉందని అన్నారు మహనీయుల జయంతి రోజున వారి సేవలు స్మరించుకుని వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఇంచార్జి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, డిఆర్ డిఓ నర్సింహులు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, మైనార్టీ నాయకులు ఎం .ఏ. హాది, యూసుఫ్ బిన్ నాసర్, అన్వర్ పాషా, మహమ్మద్ హాషం,జాకీర్ సాబ్,సయ్యద్ సాదత్ ఉల్లా హుస్సేన్, తాఖీ హుస్సేన్ తాఖీ, తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా వరంగల్‌లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఖిల్లా వరంగల్ తూర్పు కోట నూతనంగా నిర్మిస్తున్న రింగ్ రోడ్ ప్రాంతంలో నిత్యం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని మిల్స్ కాలనీ సిఐ రమేష్ కి అఖిల పక్ష నాయకులు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ ఆకాతాయిలు, యువకులు, మద్యం ప్రియులు,తదితరులు కాలి ప్రదేశం అయినా రింగ్ రోడ్ పైన మద్యం సేవించి అటు అవైపుగా వెళ్లే వారికి ఇబ్బంది కలిగిస్తున్నారని, అలాగే అదే ప్రాంతం లో ఉండే వ్యవసాయం చేసుకునే రైతులకు ఇబ్బందులు కలిగిస్తూ బావుల దగ్గర కరెంట్ వైర్లు, స్టాటర్స్, మోటార్స్ వంటివి దొంగ్లిస్తున్నారని, ఇటీవల వనపర్తి కర్ణాకర్ అనే రైతు చేను దగ్గర ఉన్న రోటివేటర్ సుమారు లక్ష రూపాయల విలువ గలది దొంగలు ఎత్తుకెళ్లారని.అలాగే నిర్మానుష ప్రాంతం కావున మధ్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, ఈ క్రమంలో అటుగా వెళ్లే బాటసారులకు అసౌకర్యం కలిగిస్తున్నారని, కొటలో కూడా యువకులు అర్ధరాత్రుళ్ళు అడ్డాలు వేసి మధ్యం సేవించి గొడవలకు దిగుతున్నారని, గంజాయి, సిగరెట్లు, మద్యం సేవించడం వలన ఘర్షణలు పడి ప్రాణాలను కోల్పోతున్నారని కావున తప్పకుండ పోలీస్ పీకేటింగ్, పెట్రోలింగ్ ఏర్పాటు చేసి అలాంటి వారిపైన చర్యలు తీసుకొవాలని, అలాగే పోలీస్ ఆఫిసర్స్ గ్రామంలో లిక్కర్ షాపులు, కిరణం, పాన్ షాప్ యాజమాన్యం, యూత్ అఖిల పక్ష నాయకులు, గ్రామ పెద్దలందరికి ఒకసారి కౌన్సిలింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తప్పకుండ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాలు అరికడతామని వీరిపై తగిన చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు బోగి సురేష్, అఖిల పక్ష నాయకులు సంగరబోయిన విజయ్, కందిమల్ల మహేష్, బేడిద వీరన్న, బోయిని దూడయ్య, సంగరబోయిన చందర్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అధికారంలో ఉన్న కేరళలో పేదరికం లేకుండా నిర్మూలించింది..

## కమ్యూనిస్టులు పాలిస్తే పేదరికం లేని దేశంగా మారుతుంది.

## ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులకు అధికారం ఇవ్వండి...

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**వలిగొండ/అక్షిత న్యూస్:** సిపిఎం పార్టీ పరిపాలిస్తున్న కేరళ రాష్ట్రంలో పేదరికం లేకుండా నిర్మూలించిందని మరి దేశంలో సిపిఎంకు ప్రజలు అధికారం ఇస్తే దేశమే పేదరికంలోని దేశంగా మారుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు

సోమవారం రాత్రి వర్కట్పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ గూడూరు బుచ్చిరెడ్డి పేరుతో నిర్మించిన స్మారక భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిపిఎం పార్టీ అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రం నేడు పేదరికంలేని రాష్ట్రంగా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆ రాష్ట్రంలో సిపిఎం పార్టీ ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందన్నారు 100 శాతం విద్యను సాధించి పెట్టిందన్నారు అందరికీ ప్రభుత్వ వైద్యం, ఇల్లుతో పాటు ఉపాధిని కల్పిస్తుందన్నారు దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలు కాని మరొక రాష్ట్రం కానీ ప్రభుత్వ విద్యా వైద్యంతో పాటు పేదరికంలోని రాష్ట్రాలుగా మారుస్తామని చెప్పే దమ్ము ధైర్యం ఉందా అని అన్నారు ఈ రకంగా కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తే దేశంలో కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే దేశమే మారిపోదా అని ప్రశ్నించారు.సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ లు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా పేదల భూములను కారు చౌకగా గుంజుకోవడానికి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులు పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, సీనియర్ నాయకులు కోమ్మిడి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, మండల నాయకులు దుబ్బ లింగం, కవిడే సురేష్, తదితరులు పాల్గొన్నారు